## అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ తనిఖీ



చెక్‌పోస్ట్ వద్ద సిబ్బందితో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయపరిశీలకులు

కృష్ణ, నవంబర్ 3 : మండలంలోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును శుక్రవారం జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు అభిశేక్ దేవల్ కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే వాహనాల తనిఖీ వివరాల రికార్డులను పరిశీలించారు. చెక్‌పోస్ట్ దగ్గర తనిఖీ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్‌పోస్ట్‌వద్ద ఆరుగురు సిబ్బంది నిరంతరం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారని ఎస్పీ వివరించారు. ఇప్పటి వరకు తనిఖీల్లో పట్టుబడ్డ డబ్బును గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. చెక్‌పోస వద్ద ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తనిఖీలో అదనపు కలెక్టర్ మాయంక్ మిట్టల్, ఎక్సైజ్ ఏఎస్పీ నర్సింహారెడ్డి, పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తొలిరోజు నామినేషన్లు నిల్

మక్తల్‌టౌన్, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఘట్టం శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల నియోజకవర్గానికి చెందిన నామినేషన్లు దాఖలు చేసేందుకు తాసీల్దార్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కార్యాలయ ఆవరణలో రెండు వైపులా ప్రధాన రోడ్డుపై 100మీటర్ల దూరంలో భారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ సమ యంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా మక్తల్ సీఐ రాంలాల్, ఎస్సై పర్వతాలు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సీఎం సభను జయప్రదం చేయాలి



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు, నవంబర్ 3: ప్రజా ఆశీర్వాదసభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమా ర్‌యాదవ్ కోరారు. శుక్ర వారం మండ లం లోని వివిధ గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 6న మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో నిర్వహించే సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు ప్రజలు భారీగా తర లిరా వాలని పిలుపుని చ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సామా న్యులకు మేలుచేసేలా మ్యానిఫెస్టో రూపొందిం చారన్నారు. తెలం గాణరాష్ట్రంలో అమ ల వుతున్న పథకాలు ఏ రాష్ట్రం లోనూ అమలు కావడం లేదన్నారు. దశా బ్దాలుగా రాష్ట్రాన్ని పాలిం చిన కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వారెంటీ లేని గ్యారెంటీ హామీలను నమ్మి మోసపో వద్దని ప్రజలకు సూచించారు. అనంతరం 6న జరిగే సీఎం సభ సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తర లివచ్చేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. కార్య క్రమంలో ఎంపీపీ బంగారు శ్రీని వాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మికాం త్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మొగిళి శ్రీధర్‌గౌడ్, మండల నాయకులు, ప్రజా ప్ర తినిధులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవానికి విరాళం

అమర చింత, నవంబర్ 3: పట్టణంలో ఈ నెల 14,15,16వ తేదీల్లో నిర్వ హిం చనున్న బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలకు రాష్ట్ర గిడ్డం గుల సంస్థ చైర్‌పర్సన్ రజిని రూ.50 వేల విరాళం అందజేశారు. శుక్ర వారం ఆమె బొడ్రాయి ప్రతిష్ఠోత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిం చారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు రూ. 50వేల నగదు అందజేశారు. కార్య క్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తాటికొండ రమేశ్, కృష్ణమూర్తి, నాగభూ షణం గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, వెంక టేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై విస్తృత ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కృష్ణ, నవంబర్ 3 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరుతున్నాయని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం ఆయన మండలం లోని కుసుమూర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన సమా వేశంలో మాట్లాడారు. ముందుగా గ్రామంలోని శ్రీకృష్ణద్వయాపాయ తీర్థుల స్వామి ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యాని ఫెస్టోలో ప్రక టిం చిన పథకాలు నిరు పేదలకు మరింత లబ్ధి చేకూరుస్తుం దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను మరో సారి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణ మండలం లోని గ్రామాలన్ని అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే చిట్టెంను మూడో సారి భారీ మెజార్టీతో గెలిం పి చాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌పాటిల్, మండల ప్రధాన కార్యదర్శి మోనేశ్, నాయకులు రాజుల ఆశిరెడ్డి, సర్పంచ్ రేణుక, నాయకులు శివరా జ్‌పాటిల్, సర్పం చుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, సింగల్ విండో డైరెక్టర్ విజయ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌ఖదీర్, నాయకులు రామకృష్ణ ధణి, సంతోశ్, అమరేశ్, ఆంజనేయులు, మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం..

మక్తల్ అర్బన్, నవంబర్ 3: కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుబంధుకు రాంరాం, కరెంట్‌కు కటకట తప్పదని బీఆర్ఎస్ నాయకుడు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కుమారుడు చిట్టెం చాణిక్య రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణం లోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ కౌన్సలర్లు, వార్డు ఇన్‌చార్జిలతో కలిసి ఆయన ప్రచారం చేశారు. 12వ వార్డు షరీఫీ మసీద్ దగ్గర నమాజ్ అనంతరం ముస్లీంలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతి ఇంటికీ చేరా యన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామన్న పట్టణం ఎంతో అభివృద్ధి చెం దిందని అది గమనించి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. కార్య క్రమంలో కౌన్సిలర్లు అన్వర్‌హుస్సేన్, జగ్గలి రాములు, మొగులప్ప, జుట్ల మారుతి, రాధిక, సాదిక్, మజర్, అంజప్ప, సాగర్, కర్రెం కృష్ణ, జగ్గలి కతలప్ప, కర్రెం భాస్కర్, బాలప్ప, అంజప్ప, మల్లేశ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

మక్తల్, నవంబర్ 3: పట్టణం లోని 1,3,5,9,10 వార్డుల్లో శుక్రవారం కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. టీచర్స్ కాలనీ, కేశవనగర్ తదితర కాలనీల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమ రే శ్‌రెడ్డి, కౌన్సిలర్లు జగ్గలి రాములు, విష్ణువర్ధన్‌రెడ్డి, మొగులప్ప తదితరులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందిం చాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు శివారెడ్డి, బండారి ఆనంద్, కర్రెం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మసీద్ వద్ద ప్రచారం నిర్వహిస్తున్న చిట్టెం చాణిక్య రెడ్డి

### పారేవులలో...

మక్తల్‌టౌన్, నవంబర్ 3: మండల పరిధిలోని పారేవు లలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని అత్య ధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ప్రజలెవ్వరూ ఓట్ల పండుగప్పుడు మాత్రమే వచ్చేవారి మాటలు నమ్మకుండా చిట్టెం రామన్న విజయానికి తోడ్పానం దిద్దామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ ఆశిరెడ్డి, సర్పంచ్ వెంక టేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపా ధ్యక్షుడు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్



మక్తల్ 10వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



టీచర్స్‌కాలనీలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి



పారేవులలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

ఊట్కూర్, నవంబర్ 3: తరగతి గదిలో పాఠాలు బోధిస్తూ గుండె పోటుతో ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. నారాయణపేట పట్టణానికి చెందిన అనిల్ ఎడ్కే (56) ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హిందీ ఉపా ధ్యా యుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. గురు వారం యధా విధిగా విధులకు హాజ రైన ఆయన తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధి స్తూ కుప్ప కూలాడు.

అపస్మారక స్థితిలో ఉన్న ఉపాధ్యాయుడిని సహచర ఉపాధ్యాయులు వెంటనే చికిత్స కోసం నారా యణపేట జిల్లా దవా ఖానకు తరలిం చారు. మెరు గైన చికిత్స కోసం అక్కడి నుంచి మహబూబ్‌న గర్‌లోని ప్రైవేటు దవా ఖానకు తర లించగా చికిత్స పొందుతూ శుక్ర వారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉపా ధ్యాయుడి మృతిపై తోటి ఉపా ధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు నివా ళులర్పించారు.